తొర్రూరులో ఫార్మసిస్ట్ డే

తొర్రూరు, సెప్టెంబర్ 25: తొర్రూరులోని ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం ఫార్మసిస్టు వేడుకలను నిర్వహించారు. సీనియర్ ఫార్మసిస్టు పారుపల్లి మహేశ్వర్‌ను శాలువా కప్పి సన్మానించారు. కేక్‌కట్ చేసి, రోగులకు పండ్లు, బెడ్, స్వీట్లు పంపిణీ చేశారు. తొర్రూరు ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ పగిడిపాటి సుగుణాకర్ రాజు, వైద్యులు గిరిప్రసాద్, రమేశ్, శంకర్, మీరాజ్, జ్వలిత, ప్రియాంక, మానస పాల్గొన్నారు.

తడిసిన మక్కలు

కేసముద్రం, సెప్టెంబర్ 25: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం కురిసిన వర్షానికి మక్కలు తడిశాయి. తేమ శాతం తగ్గేందుకు రైతులు మార్కెట్‌కు మక్కలు తెచ్చి ఆరబోశారు. ఒక్కసారిగా వర్షం రావడంతో తడిసిపోయాయి. సుమారు 500 బస్తాలు తడిశాయి.

కేజీబీవీలో చీకట్లోనే భోజనాలు

చిన్నగూడూరు, సెప్టెంబర్ 25: మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థినులు రాత్రి వేళల్లో చీకట్లోనే భోజనాలు చేస్తున్నారు. రెండు రోజులుగా విద్యుత్ లైట్లు లేకపోవడంతో తమ పిల్లలు చీకట్లోనే భోజనం చేస్తున్నారని, వాష్ రూమ్‌కు వెళ్లాలన్నా ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు తెలిపారు. బల్బులు ఏర్పాటు చేయాల్సిన ఎస్‌ఓ నిర్లక్ష్యం వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్‌ఓ లలితను వివరణ కోరగా ఎలక్ట్రీషియన్ అందుబాటులో లేకపోవడంతో బల్బులు ఏర్పాటు చేయలేక పోయినట్లు తెలిపారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు 1) అనుమాండ్ల సోమయ్య తండ్రి: ఆగయ్య, 2) అనుమాండ్ల ఉపేంద్ర భర్త: సోమయ్య, ఇరువురి నివాసము: ఇనుగుర్తి గ్రామము మరియు మండలము, మహబూబాబాద్ జిల్లా గారికి వారసత్వ ఆస్తులు ఈ క్రింది విధముగా కలవు. వాటిని అవసర రీత్యా తమ ఇద్దరి కుమారులైన అనుమాండ్ల మధు మరియు అనుమాండ్ల కిరణ్‌ల పేర్లపై మార్పిడం జరిగింది. కానీ వారిద్దరూ తామే ఆస్తులకు యజమానులము అని తెలుపుతూ అమ్ముటకు ప్రయత్నం చేస్తున్నారు అని తెలిసినది. ఈ క్రింది ఆస్తులలో నా క్లయింట్లు ఐనటువంటి అనుమాండ్ల సోమయ్య 2) అనుమాండ్ల ఉపేంద్ర లకు కూడా వాటా కలదు. కానీ వారి ఇరువురు కుమారులు అందరిని తప్పుదారి పట్టిస్తూ తామే యజమానులము అని తెలుపుతూ అమ్ముటకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ప్రకటన ద్వారా తెలియచేయునది ఏమనగా ఎవరైనా వారితో లావాదేవీలు జరిపినచో అవి చెల్లనేరవు. నా క్లయింట్లకు కూడా ఈ క్రింది ఆస్తులలో వాటా కలదు. కావున తెలియపర్చనైనది.

షెడ్యూల్ 1: మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గ్రామము మరియు మండలం లోని వ్యవసాయ భూమి ఎకరం 3-08 గుంటలు సర్వే నెంబర్ 279/7, 276/9 గల స్థిరాస్తికి హద్దులు తూర్పు: అనుమాండ్ల యాకుబ్ రెడ్డి గారి వ్యవసాయ భూమి, పడమర: అనుమాండ్ల అంజి రెడ్డి గారి వ్యవసాయ భూమి, ఉత్తరము: ఇస్లావత్ నరేష్ గారి వ్యవసాయ భూమి, దక్షిణము: రోడ్. **షెడ్యూల్ 2:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి గ్రామము మరియు మండలం లోని నివాస గృహము మరియు ఖాళీ జాగా సుమారు 620 గజములు ఇంటి నెంబర్ 1-171/1/2A, 1-171/1/2B (new) 1-117/2 (old) హద్దులు తూర్పు: అనుమాండ్ల అంజి రెడ్డి గారి గృహము, పడమర: అనుమాండ్ల అంజి రెడ్డి గారి గృహము, ఉత్తరము: పోతుల వెంకటేశ్వర రెడ్డి గారి గృహము, దక్షిణము: రోడ్.

సం/- **గాదె కమల్ కుమార్**, న్యాయవాది,
N.G.O'S కాలనీ, మహబూబాబాద్, టౌన్ మరియు జిల్లా.
సెల్: 9885497891

మెరుగైన వైద్యసేవలు అందించాలి

- కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్
- జిల్లా జనరల్ హాస్పిటల్ తనిఖీ

వైద్య సదుపాయాలపై రోగులను అడిగి తెలుకుంటున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 25 : ప్రభుత్వ హాస్పిటళ్లలో రోగుల కు మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ వార్డు, డయాలసిస్, గైనిక్ వార్డు, క్యాన్సర్ బ్లాక్, శిశు సంజీవని సెంటర్లను సందర్శించారు. ప్రతి వార్డులో మందులు, పరికరాలు, సామగ్రిని అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. వైద్యులు లక్ష్మీనారాయణ, జగదీశ్వర్, వెంకన్న పాల్గొన్నారు. కాగా, మండలంలోని కురవి రోడ్‌లో ఉన్న కంబాలచెరువు కట్టను కలెక్టర్ పరిశీలించారు. పట్టణ ప్రజల సౌకర్యార్థం ఆహ్లాదకర వాతావరణంలో సరదాగా గడిపేందుకు చెరువుకట్ట సుందరీకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషన్ రవీందర్, డీఈ ఉపేందర్, ఎమ్మార్వో భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.

మండలాల అభివృద్ధికి కృషిచేయాలి

కలెక్టర్‌తో చర్చించిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

తొర్రూరు, సెప్టెంబర్ 25: తొర్రూరు, పెద్దవంగర మండలాల్లోని సమస్యలను పరిష్కరించాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు మున్సిపాలిటీ, పెద్దవంగర, తొర్రూరు మండలాల అభివృద్ధి, వివిధ ప్రజా సమస్యలపై కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను కలిసి తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తొర్రూరు, పెద్దవంగర మండలాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. టీపీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్‌రెడ్డి, జిల్లా నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, గంజి ప్రసాద్‌రెడ్డి, చిదిరాల చంద్రయ్య, మెరుగు మల్లేశంగౌడ్, తూనం శ్రావణ్‌కుమార్, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్ ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలి

విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాల, మండలంలోని చెర్లపాలెం పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించిన 12 కంప్యూటర్ల ల్యాబ్‌లను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. మహంకాళి బుచ్చయ్య, తొర్రూరు హైస్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. కార్పొరేట్ స్థాయిలో కంప్యూటర్ నేర్పించేందుకు రెండు పాఠశాలల్లో 12 కంప్యూటర్ ల్యాబ్‌లను అందించి, 850 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు కృషి చేసిన బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ చైర్మన్ పాడిశెటి కృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఫణికుమార్ సింహాద్రి, వ్యాపారవేత్త, ఫౌండేషన్ సభ్యులు అమూల్యరెడ్డి, ఆహార నిపుణులు ఉత్తర శ్రవణ్, ఫౌండేషన్ కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ కచం వంశీ, బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ మేనేజర్ జిడ్డు సూర్య, టీపీసీసీ మాజీ సభ్యుడు నిరంజన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, గంజి విజయపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

గురుకుల పాఠశాలలో నెలకొన్ని సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. గురుకుల విద్యాలయాల బాగు కోసం టీఎస్‌యూటీఎఫ్ గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దశలవారీ పోరాటంలో బుధవారం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ అశాస్త్రీయ పనివేళలు సవరించాలని, మెస్ చార్జీలను పెంచాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కేర్ టేకర్, వార్డెన్ పోస్టులు ప్రత్యేకంగా నియమించాలన్నారు. జిల్లా కోశాధికారి నాగమల్లయ్య, కార్యదర్శి వెంకన్న, రఫీ, చైతన్య, యాకయ్య, రాయలు, శేఖర్, జనార్దన్, యాకూబ్, చిరంజీవి, రాకేశ్, లక్ష్మయ్య, రవీందర్, రాజన్న పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు

మహబూబాబాద్ రూరల్: మండలంలోని అనంతారం ఆదర్శ పాఠశాల, కళాశాలలో రాజనీతిశాస్త్రం బోధించేందుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సునీల్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఏ పొలిటికల్ సైన్స్, బీఈడీ పూర్తి చేసి, ఇంగ్లిష్ బోధించే వారు అర్హులని పేర్కొన్నారు. ఈనెల 26న డెమో బోధనకు సర్టిఫికెట్స్‌తో హాజరు కావాలని తెలిపారు.

గౌడ సొసైటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్

మరిపెడ: మండలంలోని గుండెపుడి గౌడ సొసైటీ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రేఖ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. బోడపట్ల రవి, వెంకన్న, చిరంజీవి, నరేష్, అశోక్, ప్రవీణ్ ఉన్నారు.

డోర్నకల్: ముల్కలపల్లిలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల నిరసన

జీవో నంబర్ 25ను సవరించాలి

తొర్రూరు/ నెల్లికుదు రు/ కొత్త గూడ/ డోర్నకల్/ దంతాలపల్లి, సెప్టెంబర్ 25: జీవో నంబర్ 25ను సవరించాలని ఉపాధ్యా య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. తొర్రూరులో టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. సంఘ నాయకులు కొలుపుల శ్రీనివాస్, ప్రవీణ్, రమేశ్, వెంకన్న, కృష్ణ, వినిల్, వెంకటేశ్వర్లు, యాకమధు, యాకూబీ, సునీత, సమత, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ, టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సైదులుపాషా, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు కొత్త నర్సింహారెడ్డి, పీఆర్‌యూటీ మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల శ్రీనివాస్‌రెడ్డి, సంగ శ్రీనివాస్, పెరుమాండ్ల రమేశ్, సాయిలు, లక్ష్మణ్, బిక్కు, సంపత్ రెడ్డి, రాజేశ్, సుధాకర్, శేఖర్, జనార్ధన్, కవిత, శిరిష, రాజేశ్వర్, సంతోశ్, రవీందర్, ఉప్పలయ్య, వెంకటరామనర్సయ్య, విజయ్, మధుసూదన్, ప్రవీణ్ కుమార్, స్రవంతి, మల్లయ్య పాల్గొన్నారు. కొత్తగూడ మండలం పొగుళ్లపల్లి జడ్పీ పాఠశాలలో మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్స్ నిరసన తెలిపారు. డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెలుట్ల భాస్కర్, హెచ్‌ఎంలు విష్ణువర్ధన్‌రావు, యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రమేశ్, అంజయ్య, డీటీఎఫ్ గూడూరు అధ్యక్షుడు గుంటి శ్రీనివాస్, జుమ్మేలాల్, రాజ్‌కుమార్, రాంబాబు, రాజేందర్, నిర్మల, నర్సింహారావు, బేబి, వసంత పాల్గొన్నారు. డోర్నకల్ మండలం ముల్కలపల్లి జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ వద్ద టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు యాదండ్ల సాయిబాబు, టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పూలరాజు, టీపీటీఎఫ్ సభ్యులు పెనక స్వామి, సరస్వతి, ఉమ, అనిత, ఆదిలక్ష్మి, సంతు, అలీ పాల్గొన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలో పీఆర్‌టీయూ, టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెల్లికుదురు: నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

వాటర్ లీకేజీ లేకుండా చూడాలి

విద్యుత్ మోటర్లపై శిక్షణ ఇస్తున్న ఏఈ శ్రీకాంత్, సతీష్

మహబూబాబాద్ రూరల్/బయ్యారం, సెప్టెంబర్ 25 : గ్రామాల్లో మిషన్ భగీరథ వాటర్ పైపులైన్ లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఏఈ శ్రీకాంత్, సతీశ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 41 జీపీల వాటర్‌మెన్‌లకు శిక్షణ నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గుదల వల్ల తాగునీటి మోటర్‌లో తాత్కాలిక సమస్యలు వస్తాయని, వాటర్ మెన్‌కు మోటర్లపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు. చిన్న రిపేర్లను తామే చేసుకోవాలన్నారు. నీటి సహాయకులకు రిపేర్ చేసే కిట్స్‌ను అంద చేశారు. బయ్యారం మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ మంచినీటి సహాయకులకు పైపులైన్ లీకేజీ, నల్లా కనెక్షన్ గేట్‌వాల్ లీకేజ్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్, ఇన్‌చార్జి ఎంపీడీవో దైవాదీనం, ఏఈలు శ్రీజా, రంజిత్, సూపర్‌వైజర్ ప్రభాకర్ ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం


పద్మ, రమేశ్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయ నాయకులు

డోర్నకల్, సెప్టెంబర్ 25: చిల్కోడు జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన ఉపాధ్యాయులు పద్మ, రమేశ్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు అవార్డు పొందారు. ఈమేరకు బుధవారం చిల్కోడు జడ్పీహెచ్‌ఎస్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు పద్మ, రమేశ్‌ను వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఎంఎన్‌వో లక్ష్మా, హెచ్‌ఎంలు విత్తనాల సుధాకర్, రుక్మాంధరావు, వీరభద్రరావు, బండి నరసింహ రావు, ఉపాధ్యాయులు అంగోత్ రమేశ్, సాయిబాబు పాల్గొన్నారు.

రైస్‌మిల్లులపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 25 : పట్టణంలోని పలు రైస్‌మిల్లులను టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం రాత్రి తనిఖీలు చేశారు. టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ ప్రభాకర్ మాట్లాడుతూ ఖరీఫ్, రబీలో ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కస్టమ్ మిల్లింగ్ కోసం రైస్ మిల్లులకు కేటాయించగా మిల్లింగ్ రైస్‌ను అప్పగించకపోవడంతో తనిఖీలు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీనివాస బాయిల్డ్ రైస్‌మిల్లులో స్టాక్ 82వేల బస్తాలకు 55వేల బస్తాలు మాత్రమే ఉన్నాయని, ఇంకా 27 బస్తాలు లేవని పేర్కొన్నారు. డీఎస్‌వో ప్రేమ్‌కుమార్, డీఎంవో కృష్ణవేణి, టెక్నికల్ అసిస్టెంట్ రమేశ్ పాల్గొన్నారు.

అనుమతుల్లేని ఎరువులను విక్రయించొద్దు

గార్ల/బయ్యారం, సెప్టెంబర్ 25: ఫెర్టిలైజర్స్ షాపుల డీలర్లు అనుమతులు లేని ఎరువులు, పురుగుమందులు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి అజ్మీరా శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని కొత్తపేట రైతువేదికలో డీలర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు ఉంటాయని చెప్పారు. ఎరువుల లైసెన్స్‌లో ఓ ఫారం పొందుపరిచిన ఎరువులను ఈపాస్ విధానంలో అమ్మకాలు చేయాలని కోరారు. గార్ల, బయ్యారం మండలాల వ్యవసాయ అధికారులు రామారావు, రాంజీ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 25: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని ఎంపీడీవో బాలారాజు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీవో పద్మతో కలిసి బుధవారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులకు భోజనం తయారు చేశారు? ఏం కూర వండారు? మెనూ ఏమిటి? తదితర విషయాలను వంట నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ఎంపీవో పద్మ, నెల్లికుదురు పంచాయతీ కార్యదర్శి రాజేశ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పరామర్శ

మహబూ బాబాద్ రూ రల్, సెప్టెంబర్ 25 : మండ లంలోని కంబాల పల్లికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు బొడ్డు పల్లి శంకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను బుధవారం మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

'మీ సేవ'ల్లో సాంకేతిక సమస్య పరిష్కారం

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 25 : జిల్లాలోని మీ సేవ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలను పరిష్కరించినట్లు మీ సేవ డిస్ట్రిక్ట్ మేనేజర్ ప్రశాంత్ తెలిపారు. బుధవారం పట్టణంలోని మీ సేవ సెంటర్లను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కొన్ని రోజులుగా ఎస్‌డీసీ సర్వర్ సమస్య వల్ల దరఖాస్తుదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అప్లికేషన్లు మీ సేవ కేంద్రం ఆపరేటర్స్ లాగిన్‌కు తిరిగి పంపామని, దరఖాస్తు దారులకు సైతం మెసేస్ పంపామని, మళ్లీ అప్‌లోడ్ చేసుకోవాలని, వాటికి ఎలాంటి చార్జీలు తీసుకోరని తెలిపారు.

మాజీ సర్పంచ్ రిమాండ్‌కు తరలింపు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 25 : మండల పరిధిలోని మాధవపురం శివారు ఇస్లావత్ తండా(ఎం) మాజీ సర్పంచ్ నరేశ్‌ను బుధవారం పోలీసులు రిమాండ్‌కు తరలించారు. కురవి ఎస్సై గండ్రాతి సతీష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉప సర్పంచ్ సంతకం ఫోర్జరీ చేసి రూ.49వేలు డ్రా చేయగా, నాటి ఎంపీవో హరిప్రసాద్ విచారణ చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేయగా ఉప సర్పంచ్ సంతకం ఫోర్జరీ వాస్తవమని ల్యాబ్ రిపోర్ట్‌లో తేలడంతో బుధవారం అతడిని అరెస్ట్ చేసి జ్యూడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

సీసీ కెమెరా తీసుకెళ్లిన వారిపై చర్య తీసుకోవాలి

కేసముద్రం, సెప్టెంబర్ 25: సీసీ కెమెరాను తీసుకెళ్లిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం వాంకుడోత్ వెంకన్న ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. 2023 ఆగస్టులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం మహిమూద్‌పట్నం కాలనీ తండాలో 75 గజాల స్థలానికి పట్టా ఇచ్చిందని తెలిపాడు. 2024 జూన్‌లో రెవెన్యూ అధికారులు స్థలం కేటాయించగా ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నాడు. కాంగ్రెస్ నాయకులు కావాలనే తన ఇంటి నిర్మాణ పనులను అధికారులతో అడ్డుకుంటున్నారని ఆరోపించాడు. తనకు ఇచ్చిన స్థలంలో ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరా, విద్యుత్ తీగను రెవెన్యూ అధికారులు తీసుకెళ్లారని తెలిపారు. వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

పీఆర్టీయూ మండల అధ్యక్షుడు నియామక పత్రాలతో ప్రభుదాసు

పీఆర్టీయూ మండల కమిటీ ఎన్నిక

డోర్నకల్, సెప్టెంబర్ 25: డోర్నకల్ ఎంపీపీఎస్‌లో బుధవారం పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రీ నారాయణ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. డోర్నకల్ మండల పీఆర్టీయూ టీఎస్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడిగా డీ.ప్రభుదాసు, ప్రధాన కార్యదర్శి ఆర్.రమేశ్, అసోసియేట్ అధ్యక్షులుగా వీ.శ్రీనివాస్, సంజీవ్‌రావు, మహిళా కార్యదర్శులుగా ఉష, శ్రీలత, ఉపాధ్యక్షురాలిగా శేషదీపిక, ఉపాధ్యక్షులుగా సురేశ్, జే. శ్రీనివాస్, కార్యదర్శులుగా ప్రదీప్, రామరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మిరియాల సతీశ్‌రెడ్డి, డోర్నకల్ మండల పీఆర్టీయూ మాజీ అధ్యక్షుడు వెంపటి సీతారాములు, పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు శ్రీధర్, కృష్ణా రెడ్డి, పీఆర్టీయూ బాధ్యులు లక్ష్మా, రుక్మాంధరావు పాల్గొన్నారు.

రక్త హీనత ఉన్న పిల్లలను గుర్తించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 25 : గ్రామాల్లో రక్త హీనత ఉన్న పిల్లలను వెంటనే గుర్తించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మురళీధర్ వైద్యులను ఆదేశించారు. జిల్లాలోని ఆర్‌బీఎస్ వైద్యులు స్కూల్స్, అంగన్‌వాడీలు, సివియర్ మాల్ న్యూట్రీషియన్ పిల్లలను రిహ్యాబిలిటేషన్ సెంటర్‌కు పంపాలని, వారికి అక్కడే అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో ప్రజలను మరింత అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 25 : పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 18వ వార్డులో పారిశుధ్య కార్మికుల కోసం హెల్త్ క్యాంప్ నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ సందర్శించి, డెంగ్యూ, మలేరియా వంటి విషజ్వరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, వివిధ వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నియామక ఉత్తర్వులు ఇవ్వాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 25: రెవెన్యూ శాఖలో ఏళ్లుగా పనిచేస్తున్న వీఆర్‌ఏల వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు నాగుల అనిల్‌కుమార్ అన్నారు. ఈ మేరకు బుధవారం తహసీల్దార్ రాజుకు వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 3,797 వీఆర్‌ఏ వారసులు ఉన్నారని, వీరందరూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారేనని, అర్హతల ప్రకారం ఎలాంటి ఆంక్షలు లేకుండా నియామక పత్రాలు ఇవ్వాలని కోరారు. వీఆర్‌ఏల వారసుల సంఘం నాయకులు అజయ్, రాజు, నరేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కుటుంబ కలహాలతో ఆత్మహత్య

తొర్రూరు, సెప్టెంబర్ 28: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మాటేడులో బుధవారం జరిగింది. ఎస్సై ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎనమగండ్ల సత్యనారాయణ(38) కుటుంబ కలహాలతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసై తరుచు ఇంట్లో గొడవ పడేవాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. భార్య యామిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 25 : హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి శ్రీధర్ అన్నారు. బుధవారం మండలంలో కంబాలపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నిత్యం బరువులు మోస్తున్న హమాలీలకు ఎలాంటి పనిభద్రత, సంక్షేమ బోర్డు లేదన్నారు. వెంటనే సంక్షేమబోర్డు ఏర్పాటు చేయాలని ఈనెల 30న జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలన్నారు. భద్రయ్య, రాములు, వెంకన్న పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ఆర్థికసాయం

కేసముద్రం: ఆర్థికసాయం అందిస్తున్న తల్లిదండ్రులు

కేసముద్రం, సెప్టెంబర్ 25: మండలంలోని కల్వల మోడల్ స్కూల్‌లో మౌలిక వసతులు కల్పించాలని కోరుతతూ బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రిన్సిపాల్ నవీన్‌కు రూ.5వేల ఆర్థికసాయం అందించారు. పాఠశాలలో మరుగుదొడ్లు లేకపోవడంపై విద్యార్థులు తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన తల్లిదండ్రులు ఆర్థికసాయం అందించారు. కొండబోయిన అశోక్, బేతు అశోక్, గుంషావళి, కత్రి సుభాష్, వెంకటేశ్వర్లు, పింగిళి కిశోర్, బండారి నాగరాజు, బాలు, నరేటి నరేశ్, యుగేందర్ ఉన్నారు.

వరద బాధిత కుటుంబానికి..

గార్ల: మండల కేంద్రమైన గార్ల గ్రామానికి చెందిన సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పీ సోమయ్య ఇల్లు ఇటీవల ఖమ్మంలో కురిసిన భారీ వర్షానికి సాక్షికంగా దెబ్బతిని నష్టం వాటిల్లడంతో సీపీఎం ఆధ్వర్యంలో ఆయన కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. బుధవారం పార్టీ నాయకులు ఖమ్మం వెళ్లి సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు, ఈశ్వరలింగం, అంబటి వీరస్వామి, ఇమ్మడి గోవింద్, చింత ఎల్లయ్య, సంగు నాగరాజు, తెలగర్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి..

కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె గ్రామానికి చెందిన రైల్వే ఉద్యోగి కాడబోయిన విజయ్ ఇటీవల ఆత్మహత్య చేసుకోగా చిన్ననాటి స్నేహితులు, తోటి రైల్వే ఉద్యోగులు ఆర్థికసాయం అందించారు. విజయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.50వేలు అందించారు. ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు సార లాలు, ఉద్యోగులు వెంకన్న, బాలాజీనాయక్, చిర్ర శ్రీధర్, చెలగోల అనిల్, నిమ్మనగోటి అనిల్, కుమారస్వామి, కాడబోయిన రాజు ఉన్నారు.

విద్యార్థికి..

దంతాలపల్లి: మండల కేంద్రంలోని జడ్పీఎస్‌ఎస్ పాఠశాలలో విద్యార్థుల కుటుంబానికి బుధవారం పాఠశాలలోని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రానికి చెందిన బోళ్ల మహేశ్ పాఠశాలలో 10వ తరగతి, బోళ్ల అన్వేష్ 9వ తరగతి చదువుతున్నారు. మహేష్, అన్వేష్ తండ్రి బోళ్ల లక్ష్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు సేకరించిన రూ.7,116ను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణు మాధవ్‌రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దంతాలపల్లి: ఆర్థికసాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

బాధ్యతలు స్వీకరించిన ఎంఈఓలు

నమస్తే, నెట్‌వర్క్: జిల్లాలో నియామకమైన ఎంఈఓలు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇనుగుర్తిలోని జడ్పీ స్కూల్ హెచ్‌ఎంగా ఉన్న జంగా రూపారాణి ఎంఈఓగా నియామకం కాగా అదనపు బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండలశాఖ అధ్యక్షుడు సామల రమేశ్ ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తపస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాగి సోమనర్సయ్యచారి, జిల్లా కోశాధికారి బొంగోని బాలరాజు పాల్గొన్నారు. కురవి ఎంఈవోగా నేరడ హెడ్‌మాస్టర్ బాలాజీ, సీరోలు ఎంఈవోగా కొత్తూరు(సీ) హెడ్‌మాస్టర్ ఇస్లావత్ లచ్చిరాం ఎంఈవో కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు. కేసముద్రం ఎంఈఓ కాలేరు యాదగిరి బాధ్యతలు స్వీకరించారు. పెనుగొండ జడ్పీ హైస్కూల్ హెచ్‌ఎం కాలేరు యాదగిరి ఎంఈవోగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఆయన్ను పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. మరిపెడ మండలం తానంచర్ల ఉన్నత పాఠశాలలో జీపీ హెచ్‌ఎం అనితాదేవి ఎంఈఓగా బాధ్యతలు చేపట్టారు. గూడూరు మండలం అయోధ్యపురం పాఠశాల గెజిటెడ్ హెచ్‌ఎంగా ఉన్న రవికుమార్ ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. పెద్దవంగర ఎంఈవోగా ఉన్నత పాఠశాల హెచ్‌ఎం బి.శ్రీనివాస్ అదనపు బాధ్యతలు చేపట్టారు. ఆయన్ను పీఆర్‌టీయూ నాయకులు సన్మానించారు. చిన్నగూడూరు ఎంఈఓగా రవికుమార్ బుధవారం విధుల్లో చేరారు. పాఠశాలల ఉపాధ్యాయులు ఆయన్ను సన్మానించారు.


పెద్దవంగరలో ఎంఈఓ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు


ఇనుగుర్తిలో రూపారాణి, సీరోలులో లచ్చిరాం, మరిపెడలో అనితాదేవి బాధ్యతల స్వీకరణ


గూడూరులో ఎంఈఓ రవికుమార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

చిన్నగూడూరు: ఎంఈఓ రవికుమార్‌కు సన్మానం


కేసముద్రం: ఎంఈఓ యాదగిరిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-318996

CHANGE OF NAME
★ I, **GANDRA UMARANI** W/o Narayana Rao Pamera, R/o H.No. 7-32, Bollonipalli, Post: Gatlanarsingapur, Mdl Bheemadevarapally, Dist.: Hanamkonda - 505497. Declare that I Changed my name from **GANDRA UMARANI** to **PAMERA UMARANI**
NTW-000

CHANGE OF NAME
★ I, **THOTA SHIVA KUMAR** (New Name), previously called **THOTA SHIVA** (Old Name), and R/o H.No. 33-5-65/116, Adarsha Colony, Laxmpur, Thimmapur Haveli, Khila Warangal Mdl, Warangal Dist.-506005. T.S., India and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **MOHAMMED YAQUB,** S/o. **ABDUL HAMEED,** R/o. H.No.14-6-142, Nizampura, Warangal - 506002, Telangana, India have changed my name to **MOHAMMED YAKUB PASHA** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **SHAHNAAZ SULTANA** W/o **MOHAMMED YAKUB PASHA,** R/o. H.No.14-6-142, Nizampura, Warangal, Warangal - 506002, T.G, India have changed my name to **SHAHNAZ SULTANA** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **KOUSAR,** W/o. **MOHAMMED MUSTAFA ALI,** R/o. H.No.11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal - 506002, T.G., India have changed my name to **KOUSAR MOHAMMED** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **MUSTAFA ALI,** S/o. **SHAIK MADAR,** R/o. H.No. 11-24-222, Deshaipet Road, Pochamma Maidan, Warangal 506002, Telangana, India have changed my name to **MOHAMMED MUSTAFA ALI** and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565